పెన్ పవర్
రాయలసీమ
తిరుపతి । చిత్తూరు । అన్నమయ్య । వై.ఎస్.ఆర్ కడప । నంద్యాల । కర్నూలు । అనంతపురం

# ఆర్ అండ్ బి అధికారులు కలిసిన ఎమ్మెల్యే



**రంగంపేట, పెన్ పవర్, జూలై 22:** మండలంలోని ఆర్ అండ్ బి రోడ్లకు నిధులు కొరత ఏర్పడిందని నియోజవర్గం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సోమవారం ఆర్ అండ్ బి అధికారులు దృష్టికి తీసుకెళ్లారు.రంగంపేట నుండి దొంతమూరు, రంగంపేట నుండి సింగంపల్లి ఆర్ అండ్ బి రోడ్డుకు కిలోమీటర్ మేర నిధులు కొరత రావడంతో ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ చీఫ్ నాయిముల్లాను నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు.ఆయన సానుకూలంగా స్పందించి కిలోమీటర్ మేర రోడ్డు వేయించడానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# తిరుపతిలో పర్యాటక అభివృద్ధికి కమిటీ వేశారా - ఎంపీ గురుమూర్తి




**పెన్ పవర్ - తిరుపతి,జూలై 22:**అంతర్జాతీయ పర్యాటకం అభివృద్ధి చేసేందుకు విస్తారమైన వనరులు ఉన్న కారణంగా తిరుపతిని అభివృద్ధి చేయదానికి ప్రభుత్వ కీలకమైన భాగస్వామ్యులు, వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు మరియు ఐఐఎం బెంగళూరు తోపాటుగా వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలతో కూడిన సహకార కమిటీని ఏర్పాటు చేసిందా అలా అయితే దాని వివరాలు కాకపోతే, దానికి గల కారణాలు తెలుపగలరు అంటూ ప్రశ్నించగా అందుకు సమాధానంగా కేంద్ర పర్యాటక శాఖామంత్రి గజేంద్ర సింగ్ షేఖావత్ సమాధానం ఇస్తూ ఇప్పటి వరకు పర్యాటక మంత్రిత్వ శాఖ కింద అలాంటి కమిటీ లేదని తెలియజేస్తూ మార్గదర్శకాల ప్రకారం, స్వదేశ్ దర్శన్ 2.0, ప్రసాద్ పథకాలు జాతీయ స్టీరింగ్ కమిటీ,సెంట్రల్ సాంక్షనింగ్ %ు% మానిటరింగ్ కమిటీ మరియు మిషన్ డైరెక్టరేట్ ఏర్పాటుకు నిబంధనలను కలిగి ఉన్నాయని వారు వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు మరియు వాటాదారుల సహకార ఇన్‌పుట్‌లు తీసుకోబడతాయని అన్నారు. అందులోనే మరో ప్రశ్నకి సమాధానంగా తిరుపతితో సహా భారతదేశం మొత్తం సమగ్రంగా ప్రమోట్ చేయడానికి మంత్రిత్వ శాఖ ప్రయత్నిస్తోందిని ప్రస్తుతానికి పర్యాటక గమ్యస్థానమైన తిరుపతికి స్వదేశ్ దర్శన్ 2.0 లేదా ప్రసాద్ పథకాల కింద మంజూరు చేయబడిన ప్రాజెక్ట్‌లు ఏమి లేవని

# డిగ్రీ ఫలితాలలో శ్రీవాణి పద్మావతి కళాశాలల విద్యార్థుల ప్రభంజనం



**పలమనేరు జూలై 22,(పెన్ పవర్):** జనవరి 2024వ సంవత్సరంలో ఎస్వి యూనివర్సిటీ నిర్వహించిన డిగ్రీ తృతీయ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో యూనివర్సిటీ స్థాయిలో మార్కులను సాధించారని కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమూర్తి రెడ్డి తెలిపారు. సోమవారం విడుదలైన ఈ ఫలితాలలో బిఎస్సి ఎమ్ఈసిఎస్ గ్రూపు నందు దీపిక 92% , బిఎస్సి బిజడ్సి గ్రూప్ నందు మౌనిక 94% , బికాం సి.ఏ గ్రూపు నందు రూప 94% , మాధవి 94%, గౌతమి 93% ,సుప్రీత 93%, వీరు యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించారు. అదేవిధంగా కళాశాలలో మొత్తం 55 మంది డిస్టెన్షన్లు, 36 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని కళాశాల ప్రిన్సిపల్ సిపి శ్రీవాణి తెలిపారు. ఈ విజయం సాధించిన విద్యార్థులను , అధ్యాపక బృందను మరియు విద్యార్థుల తల్లిదండ్రులను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు.

# డిగ్రీఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ఎమ్.వి.ఆర్.కళాశాల విద్యార్థులు



**పలమనేరు జూలై 22,(పెన్ పవర్):**సోమవారం విడుదలైన డిగ్రీఫలితాల్లో గంగవరం మండలకేంద్రం నందుగల ఎమ్.వి.ఆర్. కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు.మూడవ సెమిస్టర్ లో బి.ఎస్.సి నందు పావని 9.64,గౌతమి 9.27, నందిని 9.20, బీకాం నందు రాజేష్ 9.60,లావణ్య 9.14, ముస్కాన్ భాను 8.83,రెడ్డి రాణి 8.72,పవిత్ర 8.57,నరేష్ 8.23,బీబీఏ నందు హారిక 9.07,మధుర వాణి 9.07,తేజస్విని 9.00,బీజడ్సీ నందు రూప 8.08 మార్కులతో ప్రభంజనం సృష్టించారు.ఇంతటి విజయానికి కారకులైన విద్యార్థులను,అధ్యాపకులను,విద్యార్థుల తల్లిదండ్రులను కళాశాల కరెస్పాన్డెంట్ ఎమ్.వి.ఆర్.రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మీసుధ,డైరెక్టర్లు ప్రమోద్ కుమార్,కిషోర్ కుమార్ లు ప్రత్యేకంగా అభినందించారు.

# డిగ్రీ ఫలితాల్లో మదర్ థెరిసా కళాశాల విద్యార్థుల విజయకేతనం



**పలమనేరు జూలై 22,(పెన్ పవర్):** 2024 జూలై 21వ తేదీన విడుదలైన ఎస్వీ యూనివర్సిటీ తృతీయ సెమిస్టర్ ఫలితాల్లో గంగవరం మండలం నందు మదర్ థెరిసా కళాశాల విద్యార్థులు బి.ఎస్.సి.నందు రోహిణి 9.55,అశ్వినీ 9.49,సమీరా 9.38, పూజితా 9.29,మౌనిక 9.19, బి.సి.ఏ నందు కావ్యశ్రీ 9.49,సమీరా 9.23,బి.కామ్ నందు కుసుమ 9.15, స్నేహ 9.14,మైత్రి 9.08, చందన 9.05 మరియు బీబీఏ నందు లోకేష్ రెడ్డి 9.17,మహీన్ 9.03 జి.ఎస్.జి.పి.ఎ సాధించి ఎస్వీ యూనివర్సిటీ స్థాయిలో టాపర్స్ గా నిలిచారు. బి.ఎస్.సి,బి.సి.ఏ, బీకాం,బీబీఏ రెండవ సంవత్సరం తృతీయ సెమిస్టర్ నందు 230 డిస్టింగ్షన్లు,120 ప్రథమ శ్రేణి నందు ఉత్తీర్ణత శాతం సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ రావు తెలిపారు.ఈ విజయానికి కారకులైన విద్యార్థిని,విద్యార్థులను మరియు అధ్యాపకులను కరెస్పాన్డెంట్ రవీంద్ర బాబు, చైర్మన్ సునీల్, అకడమిక్ డైరెక్టర్ రాజేంద్రరెడ్డిలు అభినందించారు.